ఉ॥ ఎత్తినవేడ్క( గంధరము లెత్తి మొగంబులు సాచి చూడ్కులం
జిత్తములన్ విగిడ్చి తమచెందెడుచిక్కులు రోసి యింపు ద-
ళ్కొత్త(గ నొక్కచో నొకటి నొక్కటి గాంచి యెలర్చు కాయ్వలం
జిత్తజుకేళి( దేలె విలసిల్లుచు జక్కవదోయి వేకువన్

— భార–ఉద్యోగ2–109

ఈ పద్యములో "తమచెందెడుచిక్కులు" అని తిక్కన ప్రయోగించినట్లు చూపవచ్చుగాని, ఆయనమెలకువలను గమనింపవలసియున్నది. ప్రాతఃకాలవర్ణనలోనిపద్య మిది. రాత్రియంతయు విడివడినచక్రవాకములు వేకువన తమచెందెడునిక్కులు వెదకి చిత్తజకేళి తేలినవి. ఇక్కడ 'తమఇక్కలు' కాదు. "తాము చేరెడుఇక్కలు" కావున 'తమ' శబ్దమునకు 'ఇక్కల'తో ప్రత్యక్షసంబంధము కానరాదు. కావున ఇట్టివాటితో ముడివెట్టి అన్నమయ్యను స్వాతంత్ర్యములేనివానినిగా చేయరాదు.

ఇక్కడ మరియొకవిషయము చర్చింపవలసియున్నది. కర్మాదికారకములు ప్రధానములుగ వివక్షింపబడి ధాతుజవిశేషణములతో సమసించునపుడు ప్రాచీనప్రయోగములందు అది షష్ఠీతత్పురుషముగనే చెల్లినది. ఉదాహరణములు:

1. వ॥ అనిన నట్లని యందఱము వానిపోయినవలనం బోవుదమని
యెప్పటియట్ల రాక్షసబలసమన్వితులై గగనగతి నరిగి
సౌగంధికతీరంబున

(భార–అరణ్య 3–374)

2 వ॥ అట ధర్మరాజు భీమసేనుపోయినవలను ద్రౌపదిచే నెఱింగి....
యార్ష్టిషేణుండనుమునివరునాశ్రమంబున

(భార-అరణ్య-4–22)

3. వృత్తానుపూర్వే చ నచాతిదీర్ఘే జంఘే శుభే సృష్టవత స్తదీయే।
శేషాంగనిర్మాణవిధౌ విధాతుః లావణ్య ఉత్పాద్య ఇవాసయత్నః॥
(కుమా–1–35)

నక్రోధో నచ మాత్సర్యం నలోభో నాశుభా మతిః।
భవంతి కృతపుణ్యానాం భక్తానాం పురుషోత్తమే॥
(విష్ణుసహస్ర–133)

అభ్యాసోహి కర్మణాం కౌశల మావహతి. నహిసకృన్నిపాత మాత్రేణ ఉదబిందురపి గ్రావణి నిమ్నతామాదధాతి
(వామనాలంకారసూత్రోదాహృతము)

శ్రీగీతలుగల 1, 2 స్థలములందు, సమాసమధ్యపతితావ్యయము లకు సమాసమును మల్లినాథుడు చూపినాడు. 2 వ దానియందు మాత్రము 'నైషధీయప్రకాశ' వ్యాఖ్యాతయగు నారాయణుడు 'భ్రూవల్లి వేల్లిత మథాకృతిభంగమైషా" అని పాఠాంతరము చూపినాడు. * 3, 4, 5 పదములందు సమాస అసమాసపక్షములు పరామర్శించినవా రున్నారు.

ఇట్టివాని నాధారముగ జేసికొనియే మనతెలుగుకవులు విచిత్ర మైన సంఘటనలను కావించినారు. తిక్కన రచనలో:–

"తే॥ ఒకటి యడిగెదఁ గృప చిగురొత్తఁ జెప్ప-
వలయు మీరు మాయింటికి వచ్చి యొక్క-
ప్రక్క క్రిందుగ నిరువదియైదు దివము-
లనఘ విధించి తుదిమోఁదైన నీదు"
—భార–అనుశా–2–329

"క॥ చరితం బద్భుతము మునీ-
శ్వర దీనికిఁ గారణము విచారింపుమ కగో-
చర మెటిఁగింపుమనుఁడు నా-
ధరణీవల్లభునితో నతండిట్లనియెన్.
(వావిళ్లప్రెస్ 1948–భార–అనుశా–2–330)

* చూ: 'పందర్భశుద్ధిః' శ్రీమాన్ N. C. V. నరసింహాచార్యులు, 'ప్రసూనాంజలి', (Magazine) 1976-77, S. V. Oriental College, Tirupati.

దేసాళం

ఇంతేసిమతకాలు నే నెఱఁగనివా
పొంతనుండి నవ్వేవు పొద్దువోదా నీకు ॥పల్లవి॥

తారుకాణ లంతేసేల తగవు నడపరాదా
గారాపునీవెఱఁగనికల్ల వున్నదా
కూరిమిసతులమూఁక కూరిచి తలవంచేవు
పోరులేల పెట్టేవు పొద్దువోదా నీకు ॥ఇంతే॥

వాదఁబరచఁగనేల వూరకే వుండఁగరాదా
తడవితిమా నీ వింతయు నేరవా
కడగడ లటు దొక్కి కమ్మి నన్ను వేఁడుకొంటాఁ
బుడికేవు నన్ను నీవు పొద్దువోదా నీకు ॥ఇంతే॥

వివ్వెరగందఁగనేల విచ్చలాన నుండరాదా
జవ్వనపునాచేఁత నీసలిగె కాదా
యివ్వల శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడితివి
పువ్వులనేల వేసేవు పొద్దువోదా నీకు ॥ఇంతే॥ 81

సామంతం

ఎంగరు లేరు నీకు నెగసక్యాలు వేయఁగ
మందలిఁచే ఆడనుండే మన్నించవయ్యా ॥పల్లవి॥

మొక్కలపుచేఁతలకు మొదలివాఁడవు నీవు
తక్కరివిద్యలకెల్లా దాఁపిరమవు
నెక్కొని చయ్యాటాలకు నేమా నీకు నెదురు
మక్కళించి మొక్కేము మన్నించవయ్యా ॥ఎంద॥

శంకరాభరణం

ఇద్దరునుఁ గూడితిరి యిఁక నెన్నఁడు
సుద్దుల మామొగమేమి చూచేరయ్యా ॥పల్లవి॥

సతి చెమటకాఁగిలే చక్కనికేళాకూళి
యితవై నవలపులే [1] యీఁతా మోఁతా
మతకరిసిగ్గులే మంచినీటిచల్లులాట
తతిగొని మీరు వసంతములాడరయ్యా ॥ఇద్ద॥

చెలిగోరిచెనుకులే చిమ్మనఁగోవిచిమ్ములు
కులుకునవ్వులే తలకొన్న తెప్పలు
పిలుపులమాఁటలే పెట్టినట్టివాలలు
కిలకిల నవ్వి జలకేలి నేయరయ్యా ॥ఇద్ద॥

ముగుదచన్నులు తమ్మిమొగ్గలవేట్లు నీకు
తగినకూటములే పంతపుముంపులు
అగడై శ్రీవేంకటేశ ఆయాలంటి కూడితిరి
నిగిడినపెండ్లితోడ నీళ్లాడరయ్యా ॥ఇద్ద॥ 96

రేకు 1118 నాగవరాళి

చెల్లదా ఆతనికేమి నేసినంతాను
వెల్లవిరై నపనికి వెంగె మింత వలెనా ॥పల్లవి॥

నగనేలే నీకును నాయ మాతఁడు చెప్పితే
తగవులో నేమైనాఁ దప్పులుండెనా
మగువ లిప్పితేఁజాలు మానలేఁ డింతేకాక
పొగరుఁబచారువేలపూఁతకోక గాఁడా ॥చెల్ల॥

1. 'ఈఁతా—మోఁతా' ఈదువంతగ, మోయువంతగ అని అర్థముగలయీ పదములు. 'ఎక్కువగ, అనుతాత్పర్యార్థమున' నేటికిని వ్యవహారమున గలవు.

నాగగాంధారి

తగులాయ నిఁక నేలే తడఁబాట్లు
మొగిగొనె వలపుల మొగమోఁటలు ॥ పల్లవి ॥

పెనఁగేరమణునిఁ బ్రియమే నేతువుగాక
కనుచూపులలో నేలే కనుఁగాట్లు
ననిచినవేళను నవ్వు నవ్వేదువుగాక
మొనచేతలలో నేలే ములువాండ్లు ॥ తగు ॥

మక్కువ మగనితోడ మంచిమాటాడుదువుగాక
చక్కెరమోవి నేలే చప్పుచారులు
చెక్కులు నీకు నొక్కఁగా నేదదేరుదువుగాక
ముక్కుల చన్నుల నేలే మొనవోట్లు ॥ తగు ॥

కలసి శ్రీవేంకటేశుఁ గాఁగిలించుకొందుగాక
నిలుగుల మేవ నేలే విందుసిగ్గులు
తలకొన్న రతులలోఁ దమితో మంధువుగాక
అలవి మీరి యేలే అసురుసురు ॥ తగు ॥ 120

రేకు 1122. ధన్నాసి

నీ కేల భయము నీకునీకే అలిగేవు
చేకొన్న నీచేఁతలందుఁ జెరిగున్నవా ॥ పల్లవి ॥

చనవు నేమక ఆపె సారె నీమోము చూచితే
చెనకఁజాలక యేల సిగ్గువడేవు
కనుఁగొనఁబోతే నందు కళ లింతే వుండీ నవి
వెనుకొని కాఁతలెల్లా వేలు[1] కాదేరా ॥ నీకే ॥

1- వేలుక + ఆదేరా. వ్రేలాదేరా అని యర్థము.

వాగాలు నోళ్లఁబోసి బలిమి నాకు మడిచి
ఆగతి విడి నప్పటి వట్టె వుండఁగా
చేఁగదేరఁ గాఁగిళ్లకు చేతులు చక్కఁగా దొప్పి
బాగుగఁ దెరవేసితేఁ బచ్చికట్టు దిట్టరి ॥ ఈకె ॥

శ్రీవేంకటేశ్వరు వింతఁ జేరి మర్మా లంటించి
ఆవేళ వారివలువ లట్టె కప్పఁగా
దేవుఁడు దేవులుఁ గూడి తెఱవను మెచ్చి మెచ్చి
వేవేలిచ్చి మన్నించి వేరేలిట్టు దిట్టరి ॥ ఈకె ॥ 141

లలిత

ఎవ్వరెవ్వరిపంతాలు యెటు వచ్చునో
ఇవ్వల వీరినేరుపు లేమి చెప్పేమే ॥ పల్లవి ॥

మాటలాడమని లోలో మరి వొట్టువెట్టుకొని
యీటునఁ గొంతవ డూర కిద్దరు నుండి
పాటించి ఇంతిచెల్లెలిఁ బట్టితెచ్చి నాయకుఁడు
గోటారించి భంగించఁగా కొమ్మ వేఁడుకొనెను ॥ ఎవ్వ ॥

మోములు చూడమనుచు మించి వొట్లువెట్టుక
వోముచుఁ గొంతవడి తామూరకే వుండి
నేమమున వద్దములో నీడలు దెచ్చి విభుఁడు
భామినికిఁ జూపితేను పైపై జంకించెను ॥ ఎవ్వ ॥

కూడమంటాఁ గోపమునఁ గోరి వొట్టువెట్టుకొని
వోడక కొంతవడిదాఁ కూరకే వుండి
వేడుకాపెకాఁగ శ్రీవేంకటేశుఁ డంటఁబోఁగా
గా[1]థల వద్దంటా సతి కాఁగిలించి పట్టెను ॥ ఎవ్వ ॥ 142

1. ప్రావరంగము.

మాట లూరకే యాడితే మర్మములు గదురేఁగె
పాటించి కానుకియ్యఁగా పట్టెను తమి
చాటువమొగమోటు సమ్మతులాయ నన్నియు
యీటు సరసాలాడితే వీఁక నెంతేశానో ॥ ఏమ ॥

యేకాంతము జరపఁగా నిట్టె మేను చెమరించె
దీకొని పెనఁగఁగాను తీరెఁ బనులు
చేకొనె నలమేల్మంగ శ్రీవేంకటేశ్వర విన్ను
యీకడఁ గాఁగిలించెను ఇఁక నెంతేశానో ॥ ఏమ ॥ 150

ముఖారి

ఇన్నిటికి నోపుదు విటువంటినీకును
యెన్నఁగ వలచివచ్చే దేమిటాఁతి సతులు ॥ పల్లవి ॥

చుట్టపువరసకుఁగాఁ జొచ్చి బండి రొప్పితివి
గుట్టున గొల్లలకుఁగా కొండ యెత్తితి
బిట్టువాగెలఁ బెండ్లిపేరటము వోతివి
యిట్టిపూసగొండివి నీకేమిటాఁతి సతులు ॥ ఇన్ని ॥

మామపంచ వేఁడుకొని మనికియై వున్నాఁడవు—
చూ; మరల నింటఁ బసులఁ గాచితి
దోమటి దోడికితివి దొడ్డివారియిండ్లను
యీమంచియిచ్చకుని కేమిటాఁతి సతులు ॥ ఇన్ని ॥

అంకెల యజ్ఞపత్నుల నడిగి కోంసేసితివి
కంకిగాఁ గోకలు మోచి కాచుకుండితి
వుంకువ నలమేల్మంగ నురమెక్కించుకొంటివి
యింక శ్రీవేంకటేశ నీకేమిటాఁతి సతులు ॥ ఇన్ని ॥ 151

రేకు 1130 సామంతం

మీరే నేరుతురు మీఁద మిక్కిలి గలితే
వారివీరి నడిగితే వంకలొత్తేరా ॥ పల్లవి ॥

చెప్పరానిచేఁతకు మీచిత్తములే గురిగాక
ఇప్పుడు మాకేల పెట్టి(ట్టే?) రింతేశానలు
తప్పులు దిద్దేమా మిమ్ము దండనుండేచెలులము
ముప్పిరి వేఁడుకొంటానే మొక్కేవారము ॥ మీరే ॥

గుట్టుతో మీపంతాలకు కొనగోళ్లే గురిగాక
బెట్టి మమ్మేల తోడుగాఁ బిలిచేరు
రట్టుసేసేమా మిమ్ము రచ్చల నిచ్చకులము
చుట్టపువరుసలే చూపేవారము ॥ మీరే ॥

నిండుమీకాఁగిళ్లకు నేరుపులే గురిగాక
దండివూడిగేలమాతోఁ దలపోఁతురా
కొండలశ్రీవేంకటేశ కోమలిఁ గూడితి విట్టె
మెండుతీసేమా మిమ్ము మెచ్చేవారము ॥ మీరే ॥

భైరవి

ఏఁటికి నెగ్గులువట్టే విందుకు నీవు
కూటముగలుగుచోట గుట్టు మేలుగాదా ॥ పల్లవి ॥

తెగనాడరాదుగాక తెలిసినప...లకు
నగరాదా నిన్నుఁజూచి నాకుఁ గొ(గొం?)తైనా
జగడించవద్దుగాక చనవుగలుగుచోట
నగముచూపులు మాని సాదించరాదా ॥ ఏఁ ॥

### శుద్ధవసంతం

నీపాలిటికి నాపె నిధియు విధానము
చేపట్టి నేఁ డింతగాఁగ సేవసేసె నీకును ॥పల్లవి॥

ఇంతేసి వెంగములాడ నెవ్వతైనా నేర్చునా
వంతమాడి నీకొంగు పట్టనేర్చునా
వంత విన్ను వలపించి వంచుకొననేర్చునా
ఇంత సేసి యాపెగాఁగా నీడేరించె విన్నును ॥నీపా॥

వచ్చిగా విన్నెవ్వతైనా భ్రమయించనేర్చునా
రచ్చవేసి ఇందరిలో రవ్వసేసునా
ముచ్చటాడి నీచేతుల మొక్కించుకోనేరుచునా
మెచ్చి యాపెగాఁగా యీడేరించె విన్నును ॥నీపా॥

కలసి విన్నెవ్వతైనా కళలురేఁచనోపునా
చలివాసి(పి?) నవ్వింపించి జాణఁ జేసునా
యెలమి శ్రీవేంకటేశ ఇంతలోనే విన్నుఁ గూడె
బలిమి విన్నాపెగాఁగా పదిగొనె విన్నును ॥నీపా॥ 19

### వేళావళి

మిక్కిలి విచ్చి చెప్పితే మేదివంటిదోన మిది
తొక్కుమెట్టుసందదెల్ల తోదోపులే కావా ॥పల్లవి॥

చాయలకే మాటలాడి చనవులుమెఱసేవు
యీయెడఁ దెలుసునే మీకిద్దరికిని
నాయమే మడిగేవే నన్ను నీ వింతటిలోనే
మాయదారిసుద్దులెల్ల మఱఁగులేకావా ॥మిక్కిలి॥

వట్టిసొలపులేఁటికి వద్దనే వుండాన నేను
తిట్టనేల నీమోహము తెలిసితిని
పట్టి కొసరఁగనేల పనులెల్లాఁ జేసే నీకు
మట్టుమీరి యంతలోనే మరి కాదనేనా ॥ ఎందాఁ ॥

జంకించనేఁటికి నీచనవెల్లాఁ జేకొంటి
వుంకువలేఁటికి నీతో నొద్దికైతిని
అంకెల శ్రీవేంకటేశ అన్నిటా నిన్నుఁ గూడితి
మంకు వానె నీతోను మరి కాదనేనా ॥ ఎందాఁ ॥ 216

లలిత

ఎవ్వరు సాకిరిచెప్పే రిందుకుఁగాఁ దనకు
వువ్విళూ(ళ్లూ?)రఁ దనలోనే వూహించుకొమ్మనవే ॥ పల్లవి ॥

మొగములోపలితేట ముందరనే కానరాఁగా
యెగసక్కెపురమణిఁ దేలబొంకీనే
తగిలి తనవన్నెలు తాఁ జూచుకోరాకుంటే
సొగిసి యద్దమైనాను జూచుకొమ్మనవే ॥ ఎవ్వ ॥

లచ్చనగా నొసలను లత్తుక లంటుకుండఁగా
యిచ్చకములాడి విభుఁ దేలబొంకీనే
తచ్చి తనపై మచ్చము తాఁజూచుకోరాకుంటే
అచ్చలాన నద్దమైనా నట్టె చూడుమనవే ॥ ఎవ్వ ॥

పెదవిపై మాణికేలు బిగువులువట్టుండఁగా
యెదుట శ్రీవేంకటేశుఁ దేలబొంకీనే
వదనము తాఁ జూదవసముగాకుంటే నద్దము
యిదె చూచుకొమ్మనవే యిట్టె నన్నుఁ గూడెను ॥ ఎవ్వ ॥ 217

రేకు 1140 ఆందోళి

ఇన్నిటా జాణవే నీకిది వోజ
యెన్నేని సంతోసించేనీ కిదివో వోజా ॥పల్లవి॥

వచ్చినప్పుడే పతికి వలపు పైఁ జూసితివి
యెచ్చరికగలదాని కిదివో వోజా
అచ్చనలు నించితేను అలి నూరకె వుంటివి
యిచ్చకపుజవరాలి కిదివో వోజా ॥ఇన్ని॥

సరసములాడితేనే చనవెల్లా నిచ్చితివి
యెరవులేవిదానికి విదివో వోజ
తెరవేసినంతలోనే తెలిసి పాదాలొత్తితి–
విరవైనపెండ్లికూఁతు కిదివో వోజా ॥ఇన్ని॥

చెంగటికి వచ్చితేనే శ్రీవేంకటేశుఁ గూడితి–
వింగితజ్ఞురాలికి విదివో వోజ
వుంగిటితమ్మల మాతఁ దుమియఁబోతే నీవు
యెంగిలికిఁ జేయొగ్గితి విదివో వోజా ॥ఇన్ని॥ 230

ఆహిరి

ఇంత నేమిచెప్పేము నీయెమ్మెలు సింగారాలు
చింతచూపులనుఁ జూచి సిగ్గువిడిపించిరి ॥పల్లవి॥

ఆవులఁ గాచుచు పరాకైననిన్ను గొల్లెతలు
చేవదేర వలపులు చిమ్మి రేఁచిరి
వోవలఁ బాలెల్లఁ దాగి వుబ్బి మదించీనని
తావిబుజాల గోరికోఁతలు గోసిరి ॥ఇంక॥

అంతలో నవ్వితే వర్తమడిగేటిదానవా
కాంతుఁడ నీయిచ్చ యెఱఁగనిదానవా
సంతమాడి నిన్నింతలో భ్రమయించేదానవా
మంతనాన నీమన్నన మఱచేటిదానవా ॥ఏమి॥

ప్రియము చెప్పఁగా నీతో బిగిసేటిదానవా
క్రియ యెఱఁగక కరఁగించేదానవా
రయమున శ్రీవేంకటరమణ నన్నుఁ గూడితివి
నయమిచ్చి నీకాఁగిట నాటుకోనిదానవా ॥ఏమి॥ 240

వరాళి

ఎట్టి మొగమాయకాఁడ వేమని చెప్పుదు నిన్ను
తిట్టవచ్చినట్టియాపె దీవించె నిదివో ॥పల్లవి॥

జగడించేనంటా వచ్చి సకియ తప్పకచూచి
మొగమోటమున నీకు మించి లోనాయ
వొగరునీటాపలు వొప్పగించేనంటా వచ్చి
తగిలి నీమోవితేనె తా నానవడెను ॥ఎట్టి॥

సరి జంకించేనంటా వచ్చి నీమాఁటలు విని
నడుమంతరాలనే నవ్వె నిపుడు
కరఁగి చేయి చాఁచ వచ్చి గక్కన నీమన్ననకు
యెదమెచ్చి నీకుఁ జేయెత్తి మొక్కెను ॥ఎట్టి॥

కొంగువట్టేనంటా వచ్చి కూరిమి నీప్రియాలకు
కంగు మాని యంతలోనే కాఁగిలించెను
తుంగక శ్రీవేంకటేశ కూడి గోర మోఁదవచ్చి
యెంగిలిమోవిపైఁ గెంపులెల్లా నించుకొనెను ॥ఎట్టి॥ 24

చేరి విన్నుఁ దలఁచుక చింతతోడ నుండఁగాను
నీరూపు చూపితివిగా నేఁడైనాను
ఆరీతి విట్టూరుపుల నసురుసురై వుండఁగా
గారవించి [1]వ్యస్త పెట్టి కందువ నిల్తువుగా ॥ అతు ॥

వీకుఁగా నెదురుచూచి విన్వెరగై వుండఁగాను
కైకొని శ్రీవేంకటేశ కలసితివి
యీకడ నలమేల్మంగ వీటు సేవసేయఁగా
మేకొని యిప్పుడు నన్ను మెత్తువుగా నీవు ॥ అతు ॥ 249

శంకరాభరణం

పొంచి యిఁక నెటువలె పొందు సేసేవే
దించరాని పొంతనాలు దేవరే కూర్చెనే ॥ పల్లవి ॥

సొలసి యాతనిదిక్కు చూడవదేమే
పలువంక నాతనిపై నాఁటీనంటానే
మలసి కొంతయినాను మాఁటలాడవే
విలిచి యేమనినాను విందమోచునే ॥ పొంచి

ముడువవే శిరసున ముడిపువ్వులూ
కడలేని వనియెకా కంతునమ్ములూ
అడరినదప్పిదేర నధర మీవే
వడుమఁ బలుకోఁకులు నాఁటీనంటానే ॥ పొంచి

శ్రీవేంకటేశ్వరునిఁ జెక్కునొక్కవే
ఆవల నొత్తినరేక లవి రాఁగినే
కావిరి నలమేలుమంగవుగదవే
కైవశమై కూడితి వెక్కసమయ్యీఁగదవే ॥ పొంచి ॥ 25

1. 'వ్యస్త' వ్యస్థశబ్దమువలన వ్యావహారికమా?

నట్టనారాయణి

అప్పుడు నమ్మేవు నీవు అన్నిఁ దారుకాణలై తే
ఇప్పుడు నీతో మాటునేఁటికి వాదించను ॥ పల్లవి

నీమోవిపై వించె నాపె నెయ్యమెల్లాను
కామించి నీవేల యెఱఁగవోకావి
దోమటి మాకైతే విది తోడ దిష్టము
ఆమాట విజమూఁ గల్లా నాపెనే యడుగుమా ॥ అప్ప

వువిదవలపులు నీవొళ్ల వించెను
అవల నీకేల తెలియదోకావి
వివరించి మాకుఁజూడ వెల్లావిరులు
తవిలి నీకిష్టమైనతరుణి నడుగుమా ॥ అప్ప

మించి నీమన్నన వురమున వించెను
అంచెల శ్రీవేంకటేశ అలమేల్మంగ
చంచలమీకూటములు సరివచ్చెను
యెంచఁగ మమ్మేలితివి యింతినే యడుగుమా ॥ అప్ప ॥ 25

శ్రీరాగం

నే నెఱఁగనా యిది నీవు చెప్పవలెనా
తేనెలమాట లాడఁగ దేవరవు గావా ॥ పల్లవి

యిద్దరము నొక్కచే నీ వేమవినా నేమాయ
చద్దివేఁడిరతులలో సరసాలింతే
అద్దుక యేల లోఁగేవు ఆవలేల పెట్టేవు
తిద్దుక మాఁటలాడఁగ దేవరవు గావా ॥ నేనె

అడుగకతొలుతే అవతిచ్చితి నీపని
పెదరేఁచె నావలపు బెట్టుగా నీకు
తడయకతొలుతే దక్కితివి నీవు నాకు
బడిబడి నీకృప ఫలమందెనా ॥ ఇంత ॥

కావికయీకతొలుతే కాఁగిటఁ గూడితి నన్ను
తానకపునీయాస దైలువారెనా
అనుక శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
నానారతుల తొల్లె నాటివుందెనా ॥ ఇంత ॥ 264

## నాగవరాళి

ఏమి నేసునో విన్ను యింకా నాపె
ప్రేమ నాపైఁ జేసేవంటాఁ బెనఁగీనాపె ॥ పల్లవి ॥

మలసి నీతో నేమ మాఁటలాడితినంటా
చలము సాదించి విన్ను జంకించీ నాపె
వలిరేఁగి నీవప్పటి నవ్వులు నవ్వితివంటా
పెలుచుఁబంతములెల్లాఁ బెంచీ నాపె ॥ ఏమి ॥

చేతులెత్తి నే నీకు సిగ్గున మొక్కితివంటా
కాతరించి సారె విన్నుఁ గసరీ నాపె
ఆతుమెల్లా నీవు నాతో నట్టె చెప్పితివంటా
యేతువలెత్తి నీమీఁద యెమ్మెచూపీ నాపె ॥ ఏమి ॥

యేకతాన నీతో నే నెనసివుందానవంటా
యీకల నీవురమెక్కి వింతలో నాపె
చేకొని కూడితి విట్టె శ్రీవేంకటేశ్వర నీవు
దాకొనె నలమేల్మంగ తానే యాపె ॥ ఏమి ॥ 265

పాసివుండక పానుపుపైఁ బవళించరాదా
రాసికెక్క నీచిత్తము రప్పించేఁగాని
పోపరించి నామోవిపొత్తు గలయఁగరాదా
ఆసల నీపనికి సహాయమయ్యేఁగాని ॥ఏఁటి

పక్కన విట్టె నీపచ్చడము గప్పరాదా
నిక్కము నానేరుపులు నెరపేఁగాని
యిక్కడ శ్రీవేంకటేశ యెనసితి మిద్దరము
చెక్కునొక్కనియ్యరాదా నేసవెట్టేఁగాని ॥ఏఁటి॥ 2

## హిందోళవసంతం

మాతోడిగొడవేల మాపుదాఁకాను
యేతులకు వెంటవచ్చే విది యేమోకాక ॥పల్ల

సింగారించఁగానే ఆపెచేతికి లోనైతివి
వుంగరపువేలిగోరి కొరవైతివి
కంగినతిట్లకెల్ల కణఁజమైతివి
పంగెనమానిపి యింక పనికివచ్చేవా ॥మాతో

కమ్మటి నాపెమోవికిఁ గంచమైతివి
దొమ్మిచూపులబందెకు దొడ్డివైతివి
పమ్మినవవ్వులకెల్లా పడిగమైతివి
వుమ్మడివాఁడవు నీకు మన్నదా స్వతంత్రము ॥మా

కలికితనులకెల్లా గద్దెవు నీవైతివి
వలపులపంటకెల్ల వామివైతివి
బలిమి శ్రీవేంకటేశ పైకొని నన్నేలితివి
వలరాచకయ్యాన నీవంక వేసటున్నదా ॥మాతో॥

ధాయానాట

ఇదివో నీపెద్దరిక మెంతని విన్నవించేము
కదిసి కదిసి జాతిగని వైతివి ॥పల్లవి॥

ఆపెకును నీకెకును ఆసలు నీ విచ్చియిచ్చి
చేపట్టి చేరవచ్చితే సిగ్గువడేవు
కోపుల విరువంకలా కౌనగోళ్ల మేననంటి
యేపున నడిగితేను యెమ్మె చెప్పేవు ॥ఇది॥

యిద్దరినడుమ నీవు యేకతానఁ బవ్వళించి
వుద్దండాలు నేసితేను వొద్దుకానేవు
చద్దికి వేఁడికి వారు చన్నుల ని న్నొత్తితేను
వొద్దిచెలులపాకిరు లూరకె పెట్టేవు ॥ఇది॥

శ్రీపతి[1] భూసతిని చేసూటఁ గూడికూడి
నేసలు నీపైఁబెట్టితే చెలరేఁగేవు
ఆసల శ్రీవేంకటేశ అందరుదేవుళ్లతోడ
తానువలెఁ దులఁదూఁగి దయిలువారేవు ॥ఇది॥ 276

ఆహిరినాట

ఏఁటిదో నీమతకము యెఱఁగ నేను
నోటినీయానలకు నీనులు మూసీఁ దాను ॥పల్లవి॥

యేతలఁపు దెలిపెనో యెచ్చుకుందు గలిగెనో
నాతో నీవు మాటాడఁగ నవ్వీ నాపె
కాతరాన నీవు నాకు కడు(డుఁగ)గిందువడి యిట్టె
చేతులు చాఁచఁగాను సిగ్గువడీఁ దాను ॥ఏఁటి॥

1. 'భూపతియు' అని అర్థము కావచ్చు.

జంకెనలేలే నీకు సమ్మతించి నీమగఁడు
వుంకువగా విడెమిచ్చి వూరడించఁగా
వంకుఁదనాలు చూపకు మగనాలి మీరితేను
అంకెగాదు నీచెమట నద్దినదే చాలును ॥ మొక్క ॥

సిగ్గులువడఁగనేల శ్రీవేంకటేశ్వరుఁడు
అగ్గమై నిన్నుఁ గలసి ఆదరించఁగా
వెగ్గళించ కితనికి వెక్కసాలు చూపితేను
సగ్గవు కోరికలెల్లా సరసమే చాలును ॥ మొక్క ॥ 309

## గుండక్రియ

కానీవే నాకెంత గలిగెఁ దనకూ నంతే
వూని నానినసనిగె లొకటి కినుమడి ॥ పల్లవి ॥

తన కెంతకుచ్చితము తానే వెదికిలేవే
మనసంతే మంగళము మాపుదాఁకాను
వనిత నొక్కతె నాతో వడి నీడువెట్టెను
తనకూ నదేకాదా తగవు మీఁదటికి ॥ కానీ ॥

యీసులెంత రేఁచుకొన్నా నెక్కడవో యీలేవే
నేసినసుబాఫలాలు చేతిలోవివే
యీవిరులతో మగవి కెందరిఁ బెండ్లి నేసినా
లాసి నావలెనే తనలాభము గాదా ॥ కానీ ॥

తడవి శ్రీవేంకటేశు దక్కవిచ్చె నాకు నేఁడు
మదుగులఁ(లం?)దే వున్నది నోముఫలము
పదఁతులచేతనెల్లా పంతము నాకిప్పించితే
కడఁగి తనపెద్దరికముగాదా యిఁకను ॥ కానీ ॥ 31

చన్నుల నొత్తించుకొంటా సారె జంకించుకొంటా
కన్నెవొక్కతె కాఁగిటఁ గరఁగరాదు
పన్నినపదారువేలవంతాలకు లోనై
ఇన్నిటా నెల్ల దరియించితివయ్యా ॥ అప్ప ॥

చెందినరతికేలిని శ్రీవేంకటేశ్వర
పొంది యొక్కతె మెప్పించి భోగించరాదు
యిందరికూపురై నయిందిరను నన్ను నేలి
అందపు వేడుకల నెట్టలరితివయ్యా ॥ అప్ప ॥ 354

రేకు 1171 ఆహిరినాట

సిగ్గువడ వె(వెం?)తైనా చెల్లఁబో నీవు
బిగ్గన మమ్ము నవ్వుఁబాటు సేసేవు ॥ పల్లవి ॥

చాయలకు నీవు నాతో సరసములాడఁగాను
పోయుచు సవతులు మోములుచూచుకొనేరు
యీమెద మంచముమీఁద నిద్దరముఁ గూచుండఁగా
నాయములు వెట్టుక సన్నలు వేసుకొనేరు ॥ సిగ్గు ॥

కాతరాన నీవు నాకు గందపుబొట్టు వెట్టఁగా
జాతులు సేసేరు వారె సారెసారెఁ జెలులు
చేతిసురటిని నీవు చేరి నాకు విసరఁగ
రాతిరిఁబగలును కేరడములాడేరు ॥ సిగ్గు ॥

కందువల నీవు నన్నుఁ గాఁగిలించి కూడఁగాన
అందరుఁ దమతమకే ఆసపడి రిపుదు
పొందిన శ్రీవేంకటేశ భోగములెల్లా సరి
మందలించి నా కెక్కుడుమన్నన లనేరు ॥ సిగ్గు ॥ 355

### వరాళి

మాపుదాఁకా వట్టిజోలి మాతో నేఁటికి
నీపొందుల కిది వలె నేరుచుకోవయ్యా ॥పల్లవి॥

తెగరానిమాఁటలకు తెరువు కోపగించుట
నగితేనే పెనగొను నాలితనము
మొగము చూచితేనే మోహములెల్లా విందు
విగిడి నీకేది వలె నేరుచుకోవయ్యా ॥మాపు॥

తీరనియలుకలకు తెరఁగు పంతమిచ్చుట
పూరకుండితేనే నాయ ముమ్మరినుండు
కూరిమి గొసరితేనే కుప్పవడు వలపులు
నీరచన కేది వలె నేరుచుకోవయ్యా ॥మాపు॥

పట్టినవా(వాచః)లములకు పరివా(హాః)రము మొక్కుటే
గుట్టుతో మంటే వన్నెఁ గొనసాగును
ఇట్టె శ్రీవేంకటేశ యొసపితి విటు నన్ను
నెట్టన నీ కేది వలె నేరుచుకోవయ్యా ॥మాపు॥ 362

### దేసాళం

చేతికి లోనై వప్పుదే చేరి కై కొందువుగాక
పోతరపుమదమునఁ బొద్దేల జరపేవె ॥పల్లవి॥

పిలువఁగఁబిలువఁగ బిగిసే వాతవితోను
చలపాదితనమేలే సారెసారెకు
నలువున నీవలపు నాఁటి పతి మంధఁగాను
వెలి నీవు సటచేసి విజ్ఞపిఁగేదేఁటిదే ॥చేతి॥

పట్టఁబట్ట నాతనితో బలిమినే పెనఁగేవు
  పట్టుచీరములేఁటికే పరవాతాను
  పుట్టపడి నీయాసలు వొడినిండా నుండఁగాను
  దిట్టతనములు చూపేదీమన మదేఁటిదే ॥ చేతి ॥

కూడఁగఁగూడఁగ గునిసే వాతనితోను
  పాడిపంతము లేఁటికే పచ్చిదేరెను
  యీడనె శ్రీవేంకటేశుఁ డెవసె వివ్విందలోనె
  వీడెపుసొక్కులతోడి వింత లిదేఁటిదే ॥ చేతి ॥ 363

రామక్రియ

ఏల వేగిరించేవు యింతలోననే నీవు
  కాలుదొక్కినప్పుడే కరఁగించీఁగాక ॥ పల్లవి ॥

విన్ను నేమైనాఁ దిట్టినా నెలఁత నీచేఁతలకు
  చన్నుల మొనలనే సాదించీఁగాక
  యెన్నిసుద్దులు చెప్పినా యెదురు నీ కాడీనా
  సన్నల చాయలనే చక్కఁబెట్టీఁగాక ॥ ఏల ॥

కోపగించీనా ఆపె కొండుకనీసుద్దులకు
  చూపులకొనలనే సోదించీఁగాక
  మాపుదాఁకా నవ్వినాను మారుకొనీనా నీతో
  తీపులమాటలనే తిద్దుకొనీఁగాక ॥ ఏల ॥

జంకించీనా నేఁడు సతి నీగుణములకు
  వొంకపురతులనే భోగించీఁగాక
  అంకెల శ్రీవేంకటేశ ఆపె నీవుఁ గూడితివి
  మంతుఁదనాలు చూపీనా మనసిచ్చీఁగాక ॥ ఏల ॥ 364

హెచ్చేఁజుమ్మీ నీవేసా లిందరిలోన । అంత
విచ్చివిచ్చి యిటు వెళ్లవేయఁగాని
వచ్చేఁజుమ్మీ నీబాస నీవద్ది కప్పుదే । నే
రచ్చనీదొరతనాలు రాఁపువేయఁగాని ॥ అందు ॥

చిక్కెఁజుమ్మీ నీకాఁగిలి చేతికిఁజేయి । వేరే
తక్కనసుద్దులు మరి తడవఁగాని
దక్కెఁజుమ్మీ నీమన్నన తప్పక నాకు । నేఁ
జక్కనిశ్రీవేంకటేశ చాలించఁగాని ॥ అందు ॥ 480

రేకు 1192 పాడి

ఇందుకు బతిమాలించ నిది యేలయ్యా
అంది దవ్వుచుట్టరిక మదియే మేలును ॥ పల్లవి ॥

పన్నినతెరమఱఁగు బహురూపములెల్లాను
కన్నదాఁకానే కాని కడఁ బవుకే
యెన్నిక నీనాపొందు లెడపివుండఁగఁగాని
మన్ననఁ గూడివమీఁద మరి ఇట్టెపో ॥ ఇందు ॥

వోదక ముచ్చటమాట లొకరొకరు గదిసి
ఆడినదాఁకానేకాని అంతటఁ జౌక
యీడ నీనాయెడమాట లింతులాడఁగానేకాని
కూడిచూటాడితి వీకఁ గొన రింతేపో ॥ ఇందు ॥

గరిమ సమరతులు కడుఁబలములు మేను
మరిగినదాఁకాఁగాని మరిచొకే
విరులశ్రీవేంకటేశ చేరి నీకాఁగిట నేము
అరమరచితిఁ బను లన్నియు నింతేపో ॥ ఇందు ॥ 481

అడుగు దియ్యకుమీ నీవంతేసి । నీవు
గొడవల కియ్యకొంటేఁ గొంకేనా
అడవే మేడెము మాయంకెకు । నీ-
వెడనీలికానెకు వెఱతు నేను ॥పట్టి॥

మాఁటలపచారమేల మగవారికి
గాఁటపునీరాతిగుండె కంటి నేను
నేఁటనే శ్రీవేంకటేశ నిన్ను నన్ను నొకటిగా
తూఁటవిలుతుఁడు వచ్చి దొమ్మినేసెఁగా ॥పట్టి॥ 492

రేకు 1194 ముఖారి

నీవు నన్ను దగ్గరుటే నేరమాయఁగా
కావిరి నీసుద్దులెల్ల కతలాయఁగా ॥పల్లవి॥

తొలఁగి కదలు నీవు తొక్కవచ్చినట్టివేళ
వెలవి నానవ్వు నీకుఁ జేఁదాయఁగా
పలుచేఁతలను నీపై పచ్చియైనయీవేళ
కలికినాకనుచూపే కారమాయఁగా ॥నీవు॥

యెంచఁగ వేరొకతెతో నేకతమైవున్నవేళ
వంచిననామొక్కు నీకు [1] వాఁడాయఁగా
వించి రాత్రిజాగరాలు నీవు నిద్రించేవేళ
పొంచిననామాట నీకు పులుసాయఁగా ॥నీవు॥

కందువకాఁగిటఁ గూడి కరఁగివుండేవేళ
సందడి నాకొనగోరే చవులాయఁగా
ఇందునందు శ్రీవేంకటేశ నన్నుఁ గూడఁగాను
చందపువవులెల్లా సతమాయఁగా ॥నీవు॥ 493

1. వాఁడి + అయఁగా.

బౌళి

వేగిర మిప్పుదేయేల వింతవారమా
    సోగల నివెల్ల నేఁడే సోద్యమా ॥ పల్లవి ॥

యీతల మెచ్చకయున్న నెదలో మెచ్చేవుగాక
    ఆతల నిప్పుడే యేమి అవసరమా
ఘాత మోవి నవ్వకుంటే కన్నుల నవ్వేవుగాక
    తోతో ఇంతన యేమి దోసమా ॥ వేగి ॥

యెదుట మాటాడకున్న నింటిలో నాడేవు గాక
    పదరి నీమీఁద నేను పై తరవా
మదిఁ జేపట రాకుంటే మాపట వచ్చేవుగాక
    కదిసి ఇప్పుడు యేమి కక్కూరితా ॥ వేగి ॥

రచ్చల వీఁగకయున్న రతుల వీఁగేవుగాక
    వచ్చివచ్చి నీతోడ [1]వావాదమా
పచ్చిగా శ్రీవేంకటేశ పైకొనికూడితి విట్టె
    గచ్చుల నీగుణ మిది కానమా ॥ వేగి ॥ 503

భూపాళం

మూలమన్నవారి నీవు ముంగిట వేసేవుగాక
    గోలపై యూరకుండితే కొంగువట్టేనా ॥ పల్లవి ॥

పిలువఁగాఁటో నీతోఁ బ్రేమమున నూఁకొంటి
    అలిగినట్టే వుంటే నదేమనేనా
నిలిచి చూడఁగఁటో నే నిన్నుఁ జూచితిని
    తలవంచుకొనియుంటేఁ దడవఁటోయేనా ॥ మూల ॥

1. వావాదము = వాగ్వాదము లేక, నోతి వదరుబోతుతనము? 'వాతువాదము' అనే వ్యవహారభాషలో 'తు' లోపించెనా.

| రాగములు | సంకీర్తనసంఖ్యలు |
| --- | --- |
| గుజ్జరి | ... 89, 215, 422 |
| గౌళ | ... 16, 25, 46, 69, 75, 84, 118, 136, 164, 187, 197, 225, 284. 290, 298, 828, 841, 365, 376. 899, 407, 482 |
| ఛా(చా)యానాట | ... 218, 264, 275 |
| తెలుఁగుకాం(ఁగాం)బోది | ... 90, 235, 253, 439 |
| తోండి | ... 82, 111, 214, 805, 838, 534 |
| దేవగాంధారి | ... 248 |
| దేశా(సా)ళి | ... 31, 62. 129, 182, 189, 296, 386, 404, 459 |
| దేశి | ... 175, 806, 458 |
| దేసాళం | ... 8, 28, 81, 146, 161, 167, 216, 283, 268, 280, 814. 828, 851, 368, 371. 402, 419, 429, 472, 490, 529 |
| ధ(ద)న్నాశి(సి) | ... 37, 61, 121, 183, 196, 385 |
| నట్టనారాయణి | ... 48, 251 |
| నాగగాంధారి | ... 120 |
| నాగవరాళి | ... 97, 123, 265 |
| నాట | ... 56, 166 |
| నాదరామక్రియ | ... 78, 134, 163, 181, 249, 255, 288, 327, 348, 414, 480 |
| నారాయణి | ... 295, 403 |

| రాగములు | | సంకీర్తనసంఖ్యలు |
|---|---|---|
| ముఖారి | ... | 14, 28, 70, 101, 127, 151, 172, 177, 205. 227, 254, 292, 333, 347, 378, 428, 449, 456, 457, 468, 476, 485, 487, 498, 506. 509, 515, 524, 533 |
| మేచబౌళి | ... | 350, 441 |
| రామక్రియ | ... | 15, 24, 35, 39, 88, 98, 139, 149, 162, 198, 203. 223, 242 245. 291, 299. 312, 364, 395, 463, 477, 489, 492 |
| రీతిగౌళ | ... | 103, 126. 319. 396. 488 |
| లలిత | ... | 17, 40, 58 76, 88, 107, 142, 158, 165, 204, 210, 217, 238 282, 304, 309, 357, 405, 438, 443, 454, 471, 479, 491, 496, 511, 532 |
| వరాళి | ... | 10, 18, 45, 64, 71, 86, 118, 128, 150, 185, 241, 246, 257, 284, 298, 325, 340, 362, 381, 394, 420, 424, 436, 451, 498 |
| వసంత వరాళి | ... | 418 |
| వేళావళి | ... | 192, 308, 349 |
| శంకరాభరణం | ... | 47, 96, 145, 195, 200, 250, 263, 321, 384, 397, 437 445, 446, 452, 461, 464, 470 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| నమ్మ నేల నొల | లలిత | 165 |
| నమ్మఁగల వార | శ్రీరాగం | 77 |
| నమ్మిక లియ్య | ఆహిరి | 5 |
| నమ్మితిమి | భైరవి | 65 |
| నమ్ముదుర | పాడి | 326 |
| నాకె నతమైన | సాళంగం | 473 |
| నాతోనేమి | ముఖారి | 70 |
| నావంటిసతులే | రామక్రియ | 291 |
| నావల వింతే | శ్రీరాగం | 80 |
| నిన్నుఁ జూచి | భైరవి | 229 |
| నిన్నుఁ జూచు | ముఖారి | 205 |
| నిన్ను గెలువ | సాళంగనాట | 315 |
| నిన్నేమనేము | పాడి | 12 |
| నీకుఁ బ్రియమైన | దేసాళం | 472 |
| నీకు నంతె | నాదరామక్రియ | 78 |
| నీకు నీకే | సామంతం | 510 |
| నీకేతెలుసునయ్య | వరాళి | 185 |
| నీకేతెలుసువిది | వరాళి | 284 |
| నీకేతెలుసును | కేదారగౌళ | 483 |
| నీకేపంపు | నాదరామక్రియ | 134 |
| నీకేలభయము | ధన్నాసి | 121 |
| నీచందములు | సాళంగం | 465 |
| నీచిత్తమువఁబెట్టి | శోకవరాళి | 408 |
| నీపాలిటికి | శుద్ధవసంతం | 191 |
| నీయంతవి | బౌళి | 401 |
| నీయంది నెఱఁగకు | పాడి | 303 |

